ChimataMusic.com

# యమహో నీ యమ యమ అందం..

**చిత్రం: జగదేకవీరుడు  అతిలోక సుందరి (1990)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

## పల్లవి:

అతడు: యమహో నీ యమ యమ అందం..

చెలరేగింది ఎగాదిగా తాపం!!

ఆమె: నమహో నీ ఝుమ ఝుమ వాటం..

సుడిరేగింది ఎడాపెడా తాళం!!

అతడు: ఫోజుల్లో నేను యముడంతవాణ్ణి.. మోజుల్లో నీకు మొగుడంటివాణ్ణి..

ఆమె: అల్లారు ముద్దుల్లో గాయం.. విరబూసింది పువ్వంటి ప్రాయం!!

అతడు: యమహో నీ యమ యమ అందం..

చెలరేగింది ఎగాదిగా తాపం!!

ఆమె: నమహో నీ ఝుమ ఝుమ వాటం..

సుడిరేగింది ఎడాపెడా తాళం!!

## చరణం 1:

ఆమె: నల్లని కాటుకపెట్టి, గాజులు పెట్టి, గజ్జ కట్టి..

గుట్టుగా సెంటే కొట్టి, వడ్డాణాలే ఒంటికి పెట్టి..

తెల్లని చీర కట్టి, మల్లెలు చుట్టి, కొప్పున పెట్టి..
పచ్చని పాదాలకి ఎర్రని బొట్టు పారాణెట్టి..

చీకటింట దీపామెట్టి.. చీకు చింత పక్కనెట్టి..
నిన్ను నాలో దాచీపెట్టి.. నన్ను నీకు దోచీపెట్టి!!

**అతడు:** పెట్టు పోతా వద్దే చిట్టెంకీ.. చెయ్యి పట్టిన్నాడే కూసే వల్లంకి..
పెట్టేది మూడే ముళ్ళమ్మి.. నువ్వు పుట్టింది నాకోశమమ్మి!!

ఇక నీ సొగసు నా వయసు పేనుకునే ప్రేమలలో.. యమహో..

**ఆమె:** నీ యమ యమ అందం..
చెలరేగింది ఎగాదిగా తాపం!!
**అతడు:** నమహో నీ ఝుమ ఝుమ వాటం..
సుడిరేగింది ఎడాపెడా తాళం!!

## <u>చరణం 2:</u>

**అతడు:** పట్టె మంచమేసి పెట్టి, పాలుబెట్టి, పండుబెట్టి..
పక్క మీద పూలుగొట్టి, పక్క పక్కలొళ్ళో పెట్టి..

ఆకులో వక్కబెట్టి, సున్నలెట్టి, చిలక చుట్టి..
ముద్దుగా నోట్లోబెట్టి, పరువాలన్ని పండబెట్టి..

చీరు గుట్టు సారెబెట్టి.. సిగ్గులన్ని ఆరబెట్టి..
కళ్ళలోన ఒత్తులెట్టి.. కౌగిలింత మాటుబెట్టి!!

**ఆమె:** ఒట్టే పెట్టి వచ్చేసాక మామా.. నిన్ను ఒళ్ళో పెట్టి లాలించేదే ప్రేమ..
చెట్టెయ్యి సందె సీకట్లోన.. నన్ను కట్టెయ్యి కౌగిలింతల్లోన!!

ఇక ఆ గొడవ ఈ చొరవ ఆగవులే అలజడిలో.. యమహో..

**అతడు:** నీ యమ యమ అందం..

చెలరేగింది ఎగాదిగా తాపం!!

**ఆమె:** నమహో నీ ఝుమ ఝుమ వాటం..

సుడిరేగింది ఎడాపెడా తాళం!!

**అతడు:** ఫౌజుల్లో నేను యముడంతవాణ్ణి.. మోజుల్లో నీకు మొగుడంటివాణ్ణి..

**ఆమె:** అల్లారు ముద్దుల్లో గాయం.. విరబూసింది పువ్వంటి ప్రాయం!!

**అతడు:** యమహో నీ యమ యమ అందం..

**ఆమె:** చెలరేగింది ఎగాదిగా తాపం!!